వున్నారు?..."

"బాగానే వున్నారు. శివరాం ఇప్పుడో, ఇంకో క్షణంలోనో నిన్ను చూడడానికి వస్తున్నాడు..."

అప్పుడు చూసింది, విష్ణుకుమారి, రాజ్యలక్ష్మి కళ్ళల్లో, భయం తో(టుపాటు, సిగ్గు... రాజ్యలక్ష్మి మొహంలో నెత్తురు చుక్క కరువైంది.

"వద్దు.. వద్దు... నేనాయనను చూడలేను... నన్ను చంపెయ్యి.—"

చక్కని, వత్తయిన నల్లటి, వంకీల జుట్టుతో, చక్కటిముక్కు పెద్ద కళ్ళు, ఆకర్షణీయమైన వంపు సొంపులతో అందంగా వుండే అప్పటి రాజ్యలక్ష్మి గుర్తు కొచ్చింది ఆమెకు. ఇద్దరు పిల్లలు పుట్టినా ఆమె అందంలో మార్పురాలేదు. ఇరవై ఆరు దాటి ఇరవై ఏడులో (పవేసిస్తున్నా. ఇరవైలోపు వయసు పిల్లలా కనుపించే రాజ్యలక్ష్మి. ఒక్క రోజులో స్వరూపం పూర్తిగా మారిపోయింది.జీవం లేనిది కళ్ళు, ఎండిన చర్మం మంచానికి అతుక్కుపోయి, అస్తి పంజరానికి (పతి రూపంగా...

అనునయంగా భుజం మీద చెయ్యివేసి అంది విష్ణుకుమారి.

"పంపలా! భయం లేదు. జరిగింది చెప్పు. ఎందుకు ఈ అనర్థానికి పాల్పడ్డావ్... శివరాం మంచి వాడు కాదా? నిన్ను హింసిస్తున్నాడా? తాగుడుకు అలవాటు పడ్డాడా? లేకపోతే నిన్ను కాదని ఇంకెవరినయినా...!

అసహనంగా తల తిప్పిన రాజ్యలక్ష్మిని చూసి ఆగింది డాక్టరు విష్ణుకుమారి.

'దురంహకార పూరిత. విషతుల్య మగ (పపంచంలో మా ఆయన మట్టిలో మాణిక్యం. మానసికంగా ఆయనో మహా పురుషుడు...

"మరి నీ (పయత్నానికి కారణం..."

చెప్పడం పారంభించింది రాజ్యలక్ష్మి.

* * *

"ఉన్న వాళ్ళిద్దరూ మగపిల్లలు... మగ పిల్లలు మొరటుగా తయారవుతారు. సుకుమారుగా, లలితంగా, నిండుగా, పువ్వులా వుండే అమ్మాయి ఒక్కరుండాలి మనకు" శివరాం భార్యతో అన్నాడు.

"చాలా కాలంగా చెబుతున్న మాటే ఇది... మన కొచ్చే సంపాదనలో వీళ్ళను సరిగా చూస్తే చాలు. అయినా మూడవ కాన్పు కూడా మగాడు కాదని గ్యారంటే ఏమిటి..." రాజ్యలక్ష్మి అడిగింది.

"మా అమ్మకు, అమ్మమ్మకు, మా అన్నయ్యకు, ముందు సంతానం ఇద్దరూ మొగపిల్లలు. ఆ తర్వాత ఇద్దరూ ఆడ పిల్లలు. ఆ తర్వాత ఇద్దరూ మొగ... ఇలా... ఆ ఆనవాయితీ తప్పే వీలులేదు.

ఇలా మాటలతో కాలయాపనేనా! (పయాణానికి ఏర్పాట్లు ఏమైనా చేస్తున్నారా?"

"ఎందుకు చెయ్యను! ఒక్కగానొక్క మరదలి పెళ్ళి! అందులో ఆంధ్రా కాశ్మీర్ కోన సీమలో "గోదావరి"లో నీకు పిల్లలిద్దరికి బెర్తు రిజర్వు చేశాను..."

"మరి మీరు!"

"నేను ఇప్పటి నుంచి ఎందుకు? అయినా నాకు ముఖ్యమైన పనోటుంది...

"ఏమిటో ఆ పని ..."

"వచ్చింతర్వాత నీకే తెలుస్తుంది..."

నేను మా చెల్లెలు పెళ్ళికి పదిహేను రోజుల ముందే (పయాణమైన రోజున, మా ఇద్దరికీ జరిగిన సంభాషణ అది. పిల్లల్ని తీసుకుని పుట్టింటికి వచ్చేసరికి పెళ్ళి పనుల జోరు అప్పుడే మొదలయింది. కాబోయే మా చెల్లెలి మొగుడు అక్కడే కొబ్బరి కాయల వ్యాపారం చేసుకుంటు న్నాడుట. పెళ్ళి ఇంకా వారం వుండగానే ఆ "మూడు" రోజుల అడ్డు తీరి పోయినందుకు, అమ్మా, చెల్లీ నేను అంతా సంతోషించాం

పెళ్ళి ఇంకో గంటకు అవుతుందనగా ఆయన వచ్చారు. పెళ్ళి హడావిడిలో మాట్లాడానికి వీలు లేక పోయింది. పెళ్ళి భోజనాలు అయిన తర్వాత ఆ రోజు సాయం(తమే (పయాణ మవుతుంటే అడిగాను. మూడు రోజుల పెళ్ళి కదా అప్పుడే వెళ్ళి పోవడమేమని. ఏదో పని వుందని చెప్పి నన్ను వీలైనంత తొందరగా రమ్మని చెప్పి వెళ్లిపోయారు.

పెళ్ళి మూడు రోజులు అయిన తర్వాత, ముఖ్యమైన వాళ్ళు తప్ప అంతా వెళ్ళిపోయారు. పదహారు రోజుల పండుగలు, మనుగుడుపులు, పూర్తయ్యాయి.

మా చెల్లెల్ని అత్తవారింటికి పంపారు. దానితో మా అక్క వెళ్ళింది. ఇల్లంతా (ప్రశాంతంగా వుంది ఎండాకాలం.

పెళ్ళి పనుల మూలన (పక్కకి పెట్టిన వ్యవసాయ పనులు మొదలయ్యాయి మా నాన్నగారికి. రాసులు రాసులుగా పోసిన కొబ్బరి కాయలు వలిచి, బళ్ళకెత్తుతున్నారు. పెళ్ళి వారు వెళ్ళిపోయినా, కొబ్బరి కాయలు వలిచేవాళ్ళు, బళ్ళవాళ్ళు. వ్యాపారస్థులు, వీళ్ళతో హడావిడిగానే వుంది బయట.

చెల్లెలు కాపురం వూహించుకుంటూ మేడమీద వెన్నెలలో పడుకున్నాను పిల్లలిద్దరూ దూరంగా పడుకున్నారు. ఎందుకో ఇంటి మీదకు, ఆయన మీదకు ధ్యాసపోయింది. అలసిపోయిన నాకు గాడ ని(ద పట్టింది. ని(దలో తియ్యని కల... ఆయన నాతో వున్నట్టే... భళ్ళున తెల్లవారింది... ఒక గంటలో ఆ తియ్యని కల గురించి పూర్తిగా మరిచి పోయాను. కొన్ని రోజుల తర్వాత గాని నాకు ఆ "తియ్యని కల"లో అంతరార్థం తెలియలేదు.

పిల్లలను తీసుకుని నేను తిరిగి వచ్చేశాను. ఒకరోజు ఆయన ఆఫీసుకు వెడుతూ అన్నారు.

"ఇవాళ నీకో శుభవార్త... సాయం(తం వరకూ ఆగా..."

"నేనూ చెప్పాను మీకో శుభవార్త..." అన్నాను.

"సాయం(తం వరకూ ఆగాల?"

"ఉహూ... రా(తి నవరకు..."


ఆయన చెప్పబోయే శుభవార్త ఏమై వుంటుందా అని ఆలోచిస్తూ వున్నాను, ఆ రోజంతా... నేను చెప్పబోయే శుభవార్త ఏమిటో నాకు తెలుసు. మా ఇంట్లో ఇంకో వ్యక్తి రాబోతున్నాడు.. అహ రాబోతోంది... మూడో కాన్పు ఆడపిల్ల అని నిర్ధారణగా తెలిసి పోయింది కదా ఆయనకు అదే నేను రా(తికి చెప్పబోయే శుభవార్త.

చీకటి పడుతూ వుండగా ఆయన వచ్చారు. చేతిలో పెద్ద పాకెట్టు.

"ఎన్నాళ్ళనుంచో అడుగుతూ వున్నావు కదా... బంగారు జరీ పోసిన కుంకం రంగు పట్టు చీర... చాలా రోజులయింది చూసి పెట్టి పద్దాలుగు వందలు. దీంట్లో నా కష్టార్జితం నాలుగు వందలే..."

"మిగిలిన వెయ్యి ఎవరిచ్చారు?" నేనడిగాను.

"ఆఫీసు వాళ్ళు వేసక్టమీ ఆపరేషను చేయించుకున్న వాళ్ళకు, (పోత్సాహక బహుమతిగా వెయ్యిరూపాయలిచ్చారా?.."



ఆశ్చర్యంగా అడిగాను.

"మీరు ఆపరేషను చేయించుకున్నారా? మరి.."

"మీ చెల్లెలి పెళ్ళికి వెళ్ళినప్పుడు... ఆ తర్వాత కొన్ని రోజులకు సెమిన్ టెస్టు చేసి నిర్ధరణాయిం తర్వాత మా హెడ్డాఫీసుకు రాస్తే, మూడు నెలల తర్వాత ఇప్పుడిచ్చారు డబ్బు. నిన్ను ఆశ్చర్యంలో ముంచాలని ఇన్నాళ్ళూ చెప్పలేదు. ప్రతీ మాట ఒక్కో తూటాలా,సిరంగి గుండులా, పిడుగులా నా హృదయాన్ని తాకింది. భళ్ళున భూమి బద్దలయి, నేనొక్కదాన్ని దానిలో సమాధి అయితే బాగుండును అనిపించింది. ఆయన పిల్లలు పుట్టకుండా ఆపరేషను చేయించుకున్నారు! అదీ నాలుగు నెలల క్రితం. మరి నా కిప్పుడు మూడో నెల! అందునా ఆయన కన్‌ఫర్‌మేషన్ పరీక్షలు కూడా పూర్తి చేసుకున్నారు! ఇదెలా సాధ్యం?... అప్పుడు గుర్తుకు వచ్చింది, ఆ "తియ్యని కల"... అది కల కాదు... నిజం... వంటరిగా పడుకున్న నాపై ఎ వరో దౌర్జన్యం చేశారు. అలసిపోయి పడుకున్న నాకు, నిద్రలో నిజం కలగా అనిపించింది. ఎవరో విషబీజం నాటారు... మలినమైన నా ఈ శరీరం ఇంకా ఈ నేల మీద వుండాలా? ఆయనకు ఈ "శుభవార్త", చెప్పకుండా ఏదో మాటలు చెప్పి తప్పించుకున్నాను. నాలో పెరుగుతున్న విషభాండాన్ని బద్దలు కొట్టాలి మంచులా, స్వచ్ఛంగా వుండే ఆయన మనస్సు పాడు కాకూడదు. అందుకే నా బ్రతుకును ఆఖరు చేసుకోవాలని...

వింటున్న విష్ణుకుమారి అడిగింది.

"ఎవరో – వాడు చెప్పగలవా?..."

"ఏం ప్రశ్న వికూ!... వాడెవడో తెలిస్తే, వాడికి నన్నిచ్చి పెళ్ళి చేస్తావా? లేదా వాడి మీద కేసు పెట్టిస్తావా?"

ఇటువంటి క్లిష్ట సమయంలో, గంభీర వాతావరణంలో, తనా ప్రశ్న అడగడం తెలివి తక్కువ. ఏం చేయాలో తెలియనప్పుడు అడిగే ప్రశ్నలు, చెప్పేమాటలు ఇలాగే వుంటాయి.

* * *

శివరాం, రాజ్యలక్ష్మిని చూడడానికి వస్తే, ఇంకా స్పృహ రాలేదని తిప్పి పంపేసింది విష్ణుకుమారి. నాలుగు రోజులు గడిచాయి.

తలమునకలుగా ఆలోచిస్తోంది విష్ణుకుమారి. డాక్టరుగా సంసలకు ప్రాణం పోయగలదు. కాని బ్రతుకు మీద విరక్తితో నిస్పృహను, నిరాశను అధిగమించే, మానసిక బలం తానివ్వగలదా! మనిషిగా, స్నేహితురాలిగా తానేమి చెప్పగలదు?

రాజ్యలక్ష్మి చెప్పినది నిజమే అని ఋజువు చేసింది. "ఫ్రాగ్ టెస్టు" ఆ పరీక్ష ప్రకారం ఆమె గర్భవతి. ఆమె అనారోగ్య పరిస్థితి, దానినేమీ చేయలేద . ప్రకృతి ధర్మంగా, ఆ పరాన్న భుక్కు తన అవసరాలు తీర్చుకుంటూ పెరుగుతూనే వుంది. ఇంకా ఎంతకాలం శివరాంకి తన మీద నమ్మకం వుంటుంది. అయిదోరోజు తను రాజ్యలక్ష్మిని చూస్తానని పట్టుపడితే?

బ్రతుకు మీద విరక్తితో రాజ్యలక్ష్మి మళ్లీ ఆత్మహత్యకు ప్రయత్నించ వచ్చు. ఈ సారి ఆమెను కాపాడడం కష్టం కావచ్చు. ఒ ముందు నుయ్యి, వెనుక గొయ్యి...

గాఢాంధకారంలో మెరుపులా శివరాం గురించి రాజ్యలక్ష్మి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి... అలా చెయ్యాలి... అదే మార్గం... తన ప్రయత్నం ఫలిస్తే ఒక ప్రాణం నిలబడుతుంది. ముగ్గురు సుఖంగా వుంటారు. ఒక సంసారం నిలుస్తుంది...

* * * *

"వికూ! మళ్లీ ఎక్కడికి తీసుకు వెళుతున్నావ్! నీ దయ వల్ల మళ్ళీ బ్రతికాను కదా!..."

స్ట్రెచర్ మీద వెళుతున్న రాజ్యలక్ష్మి ప్రక్కనే నడుస్తున్న విష్ణుకుమారిని అడిగింది, వ్యంగ్యంగా.

సర్జికల్ రూమ్‌లో ఎనస్థీసియా వాసనలు గుప్పుమన్నాయి. రాజ్యలక్ష్మి. శివరాం విషయంలో చెప్పిన మాట అక్షరాల నిజం. అతను నిజంగా రత్నమే... తాను చేస్తానన్న పనికి అతను వప్పుకున్నాడు. సాధారణ మగవాడు జరిగింది తెలిసి మండి పడతాడు. శివరాం నిశ్శబ్దంగా జరిగింది విన్నాడు. తాను చెప్పిన పరిష్కారానికి అంగీకరించాడు.

"డాక్టర్. ఏపిటి చేస్తున్నారు?" రాజ్యలక్ష్మి కంగారుగా అడిగింది.

చనువుగా 'వికూ' అని పిలిచే రాజ్యలక్ష్మి, 'డాక్టర్' అని పిలవగానే, ఆమె ఎంత భయపడుతూందో అర్థమయింది డాక్టర్ విష్ణుకుమారికి. చిత్రం! చావాలను కుంది... బ్రతికింది. ఇప్పుడు ఏదో చేస్తున్నారని భయపడుతోంది... ప్రాణ భయమా? కాకపోవచ్చు... ఫియర్ ఆఫ్ అన్‌నోన్... తెలియని దాని గురించి భయం.

"క్షేత్రంలో పడిన విషబీజాన్ని నిర్మూలిస్తున్నాను..." రాజ్యలక్ష్మితో చెప్పింది విష్ణుకుమారి.

"అంటే"

"ఎమ్.టి.పి. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగెనెన్సీ... విషబీజ నిర్మూలన... మీ ఆయన అనుమతితోనే..." నవ్వుతూ అంది విష్ణుకుమారి.

రెండువారాల తార్వాత ఇంటికి వెళుతూ రాజ్యలక్ష్మి విష్ణుకుమారితో అంది, నిష్ఠూరంగా...

"నన్ను బతికించి, బతికున్నంత వరకు మనశ్శాంతి లేకుండా చేశావ్, ...వికూ..."

ఆమె ముఖంలో రక్తం చేరుకుంటోంది. మునపటి జీవకళ ఆమెలో తొంగి చూస్తోంది. విష్ణుకుమారికి ఎంతో తృప్తిగా వుంది.

"చీడ పట్టిన . చెట్టును మొదలంటూ నరకరు... చీడ తొలగిస్తారు... ఎంతో మేలు చేసిన డాక్టర్ని అలా అనడం బాగోలేదు. రాజ్యలక్ష్మి..." మందలిస్తున్నట్టుగా అన్నాడు శివరాం.

"గాయం మానినా మచ్చమాయదు మచ్చ వున్నంత కాలం ఆ దుర్భర జ్ఞాపకాలు వెన్నాడుతూనే వుంటాయి."

మౌనంగా, మ్లానంగా వెళ్ళిపోతున్న రాజ్యలక్ష్మిని చూసి అనుకుంది, విష్ణుకుమారి... వాళ్ళను అలా వదిలేయకుండా మంచి పని చేశానని.

వెళ్ళిపోతూన్న శివరాం, విష్ణుకుమారితో అన్నాడు.

"మీరు సూచించినట్టే, రేపటి నుంచే సైకియాట్రిస్ట్ (మనసిక రోగ వైద్యుడు) దగ్గరకు వెళతాము..."

"కొన్నాళ్ళల్లో ఆమె అంతా మరిచి పోతుంది... ఆమె మరిచిపోయేలా చేసే మీరున్నారు..."

వెళ్ళిపోతున్న, ఆ ఇద్దరినీ చూస్తూ తృప్తిగా నిట్టూర్చింది విష్ణుకుమారి.



బదులు

ప్రెస్‌కొచ్చాడు పాపారావు.


"నా లెటర్‌పాడ్ ప్రింట్ చేశారా!" అడిగాడు.

"ఇంకా మొదలు పెట్టలేదు. పాపారావు బి.ఏ. అన్న మేటర్‌రేనా!" అడిగాడు ప్రెస్ మేనేజర్.

"బి.ఏ.కు బదులు ఎమ్.ఎ. అని పెట్టండి" అన్నాడు పాపారావు

—విజేంద్రనాధ్ ప్రసాద్ (ఆదోని)

తెలివి



మల్లాది వెంకట కృష్ణమూర్తి

# కథాకళి

## 36—24—36



నంబియార్ ఆరేళ్ళ క్రితం దాకా పెల్హాట్‌లో కారు మెకానిక్‌గా పనిచేస్తుండేవాడు. సరిగ్గా ఆరేళ్ళ క్రితం దుబాయ్‌లో వుద్యోగం వస్తే వెళ్లాడు. అప్పటి నుంచి మళ్లీ స్వదేశం రాలేదు. మధ్యలో ఓ సారి రావాల్సిన అవసరం కలిగింది.

అతని ముసలి తల్లి మరణించిదన్న వార్త వుత్తరం ద్వారా చేరింది. అప్పటికే ఆవిడ బుగ్గయిపోవడంతో స్వదేశం వచ్చి ప్రయోజనం లేదని రాలేదు.

ఆరేళ్ళ తర్వాత నెల రోజులు శెలవ మీద భారతదేశం వచ్చాడు. పెల్హాట్ వెళ్లలేదు. అక్కడతనికి చెప్పుకోదగ్గ స్నేహితులు కాని, ఆస్తి కాని లేకపోవడంతో మద్రాస్‌లో ఓ వారం గడిపి దేశం చూద్దామని హైద్రాబాద్ వచ్చాడు.

ఇంకా పెళ్లికాని ఆ ఇరవై తొమ్మిదేళ్ళ బ్రహ్మచారికి స్త్రీ వ్యసనం తప్ప మరేం లేదు. మద్రాస్‌లో వున్న వారం రోజులు రోజుకు అయిదారొందలు అందుకోసం ఖర్చుచేసాడు.

అతడను కున్నట్లుగా హైద్రాబాద్‌లో వేశ్యలు లేరు. ఉన్నా ఆ వివరాలు ఎవరూ చెప్పలేక పోయారు. కాలక్షేపానికి రోజుకో తెలుగు సినిమా చూస్తూ గడిపాడు.

అతను చూసిన చాలా సినిమాల్లో వున్న ఓ హీరోయిన్ అతన్ని ఎంతో ఆకర్షించింది. ఆమె వయస్సు పంతొమ్మిదిదాటదని అంచనా వేసాడు. ఆ హీరోయిన్‌ని చూడటానికి భాషరాక పోయినా ఆమె నటించిన సినిమాలకి పదే పదే వెళ్ళసాగాడు.

నంబియార్‌కి తనకు తెలీకుండానే వారంలో ఆమె మీద మోహం పెరిగిపోయింది.

ఆమె నటించిన సినిమాలన్నిటిలో రక రకాల దుస్తుల్లో కనిపించింది. ప్రతీ సినిమాలో విధిగా ఓ ఈత కొలనులో స్విమ్మింగ్ డ్రస్‌తో దర్శనమిచ్చింది. ఆమె కళ్ళల్లో మెరుపు, మోహంలోని చిలిపితనం, శరీర సౌష్టవం నంబియార్‌ని పిచ్చివాణ్ణి చేసేసాయి.

తెలుగు సినిమా పత్రికలన్నీ కొని ఆమె ఫోటోలని కట్ చేసి ఆల్బంలో అతికించసాగాడు. తనుండే హోటల్‌లోని రూమ్ సర్వీస్ బాయ్‌కి ఆ ఫోటోలు చూపించి ఆమె పేరు అడిగాడు.

"ఈమె పేరు జయశీల సార్. ఇప్పుడు ఇక్కడే వుంది" చెప్పాడు రూమ్ బాయ్.

"మన హోటల్‌లోనా!" ఆత్రంగా అడిగాడు నంబియార్.

"కాదు సార్ సినిమా వాళ్ళు తరచు దిగే హోటల్ ఒకటి వుంది. దీన్లాగే అదీ త్రీ స్టార్ హోటల్. పేరు హోటల్ రేణుక".

ఆ హోటల్‌కి ఫోన్ చేసి జయశీలతో మాట్లాడాలని కోరాడు. ఆమె షూటింగ్‌కి బయటకి వెళ్లిందని, రాత్రి ఎనిమిదికి వస్తుందని చెప్పాడు.

నంబియార్ ఆ రోజు మేట్నీకి ఆమె నటించిన ఓ సినిమాకి వెళ్లాడు. అది అయిదోసారి. ఆమె ఈత దుస్తుల్లో కనబడగానే కింది తరగతి ప్రేక్షకులు ఎప్పటిలా ఈలలు వేసారు.

ఎత్తయిన ఛాతి, సన్నటి నడుం.. ఆమె కొలతలు ముప్పై ఆరు — ఇరవై నాలుగు — ముప్పై ఆరు అని స్పష్టంగా కనబడుతోంది. పైగా పొందికయిన యవ్వన దశలో వుంది.

నంబియార్ సినిమా అయ్యాక సరాసరి ఆమె వుండే హోటల్‌కి వెళ్లాడు. జయశీల మేకప్‌మేన్ అప్పుడే లొకేషన్‌నించి వచ్చాడు. నంబియార్ అతనితో మాట్లాడాలని దగ్గరలో వున్న బార్‌కి తీసుకెళ్లి తన కోరికని విశదీకరించాడు.

"సినిమా ఆర్టిస్ట్ కాబట్టి ఏదో ఓ రేటుంటుందిగా. నేను మళ్లీ దుబాయ్ వెళ్లిపోతున్నాను. నువ్వే ఏర్పాటు చేసి పుణ్యం కట్టుకోవాలి" కోరాడు.

ఆ విషయాలు చూసేది అతనే కాబట్టి పని మరింత తేలికైంది.

అయిదు వేల రూపాయలు అతని చేతిలో వుంచాడు. మర్నాడు రాత్రి పదిన్నరకి. పదకొండుంపావుకి ఆమెనించి రావచ్చని కబురొచ్చింది.

తలుపు తెరచుకుని గదిలోకి వెళ్లాడు. సన్నటి ట్రాన్స్‌పరెంట్ గౌనులో వుంది జయశీల.

నంబియార్‌ని చూసి మధురంగా నవ్వింది. సినిమాలోలా ఆమె వళ్లు గులాబి రంగులో లేదు. చామన ఛాయ, స్వల్పంగా నిరుత్సాహం కలిగినా అది లెక్కలోది కాదు. ఆమె వయసే పంతొమ్మిదే.

"మీరు నటించిన సినిమాలన్నీ చూసాను" సినిమా టిక్కెట్ల కౌంటర్ ఫాయిల్స్ ఆమెకి చూపించాడు.

తన అభిమాని అని తెలిసాక ఆమె అతన్ని దగ్గరకి తీసుకుంది.

"యు హేవ్ ఎ వండ్రఫుల్ ఫిగర్" చెప్పాడు ఆమెని కౌగలించుకుని.

లైటార్పేసిందామె. అయిదు నిముషాల తర్వాత నంబియార్‌కి ఏదో అనుమానం వచ్చింది. పదే పదే ఆమె వళ్లు తడిమాడు. లేచి కూర్చున్నాడు. లైటు వేసాడు.

సిగ్గు అభినయించింది.

నంబియార్ కళ్లు ఆమె నగ్న శరీరాన్ని నిశితంగా పరిశీలించాయి. తన కళ్ళని తనే నమ్మలేక పోయాడు. సన్నగా, పీలగా వుంది. సినిమాలో చూసినట్లుగా నడుం సన్నగానే వుంది. నడుమే కాదు. మిగతా భాగాలన్నీ.

"ఏమిటి!" అడిగింది జయశీల.

"సినిమాలో నీ కొలతలు థర్టీ సిక్స్ — ట్వంటీ ఫోర్ — థర్టీ సిక్స్ కదా!"

చిన్నగా నవ్వి తలవూపి మంచం పక్కనే పడివున్న వాటి వంక చూపించింది.

పేడ్స్?

సినిమా నటీ మణులకి తగిన శరీర పుష్టి లేకపోతే వాటిని ఇవ్వడానికి దుస్తుల కింద మేకప్ మేన్ తొడిగే పేడ్స్ అవి! ✻